## ఇంకెన్నాళ్లు
# కిన్నెరసాని లీకులు

- లీకేజీలు పూడ్చడానికి లక్షల్లో ప్రజాధనం వృధా
- 15 రోజులుగా ప్రజల పాట్లు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

2



keratam.in
కెరటం
(సామాన్యుడి ఆయుధం)
న్యూస్
www.digital.keratam.in
ఆదివారం, 16 జూలై 2023


## నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన
# డాక్టర్ ప్రియాంక అలా

- సాయంత్రం 4.23 నిమిషాలకు తన చాంబర్లో తొలి సంతకం
- పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన అన్ని శాఖల జిల్లా అధికారులు
- గిరిజన జిల్లాలో పనిచేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉంది
- అందరిని సమన్వయం చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తా
- ఈ ప్రాంతం పట్ల సమగ్రమైన అవగాహన ఉంది
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా





**శామ్, జూలై15(కెరటం ప్రతినిధి)**

గిరిజనులు అధికంగా నివసించే జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించే అవకాశం రావడం చాలా సంతోషం గా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు సాయంత్రం 4.23 నిమిషాలకు బడిఓసిలో తన చాంబర్లో తొలి సంతకం చేసి నూతన కలెక్టర్‌గా బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్ని శాఖల జిల్లా అధికారులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్ద జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అందరిని సమన్వయం చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తానని చెప్పారు. తాను పుట్టి పెరిగింది తెలంగాణలోనేనని, మన రాష్ట్రంలో లోనే కలెక్టర్ గా పని చేయడం సంతోషంగా ఉన్నట్లు చెప్పారు. గిరిజనులు అధికంగా నివసించే ఈ జిల్లా ప్రజలకు సేవలు అందించే అవకాశం రావడం చాలా సంతోషమని చెప్పారు. విద్యాభ్యాసం రోజుల్లో చిన్నతనంలో స్నేహితురాళ్లతో ఈ ప్రాంతానికి వచ్చానని, ఈ ప్రాంతం పట్ల సమగ్రమైన అవగాహన ఉన్నట్లు చెప్పారు. వైద్య విద్యనభ్యసించిన తాను ప్రజలకు సేవ చేసేందుకు సివిల్ సర్వీస్ లోకి వచ్చినట్లు చెప్పారు. 2016లో సివిల్స్ సాధించిన తాను భువనగిరి, జిహెచ్ఎంసి హైదరాబాదులో అదనపు కమిషనర్ గా విధులు నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముందుగా ఇల్లందు విశ్రాంతి గృహానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాకు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ గన్యా, కలెక్టరేట్ పర్యవేక్షకులు అనంత రామకృష్ణ, లక్ష్మీదేవిపల్లి తహసిల్దార్ నాగరాజు, చుంచుపల్లి తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఇల్లందు తహసిల్దార్ కృష్ణవేణి, సిసి దినేష్ తదితరులు పాల్గొన్నారు.







## ప్రచార కమిటీ కోకన్వీనర్‌గా
# పొంగులేటి

- పొంగులేటి నియామకం పట్ల జిల్లాలో సంబురాలు
- పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసిన నాయకులు
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి
- వచ్చే ఎన్నికల్లో సత్తా చాటుతాం
- జిల్లా కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావ్, టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు

3



4

## కమ్యూనిటీ స్థలం అక్రమంగా
# రిజిస్ట్రేషన్

- మా కుల సంఘానికి చెందిన భూమిని కబ్జా నుండి రక్షించాలి
- మాజీ కౌన్సిలర్, మాదిగ కుల సంఘం సభ్యురాలు వై.లక్ష్మీబాయి

# ఇంకెన్నాళ్లు కిన్నెరసాని లీకులు

- లీకేజీలు పూడ్చడానికి లక్షల్లో ప్రజాధనం వృధా
- 15 రోజులుగా ప్రజల పాట్లు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**శామ్, జూలై15(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ బసవయ్య ఆసుపత్రి ఎదురుగా గత 15 రోజులుగా కిన్నెరసాని పైప్ లైన్ లీకేజీ జరిగి నీరు వృధాగా పోతుందని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.శనివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి కిన్నెరసాని లీకేజీ జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో కిన్నెరసాని మంచినీటి పైపులైన్ నిర్మాణం అస్తవ్యస్తంగా ఉందని,గత అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ లీకేజీల వల్ల వాహన చోదకులు, పాదచారులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.సమస్యను పరిష్కరిం చకుండా ఈ నెపాన్ని మున్సిపల్ అధికారులు, నేషనల్ హైవే అధికారులు ఒకరిపై ఒకరు నెట్టి వేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



కిన్నెరసాని మంచినీరు సరఫరా మొదలైన ప్పటి నుంచి ఇప్పటివరకు లీకేజీలు, మరమ్మత్తుల పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని అన్నారు.ఎన్నో ఏళ్ళుగా నిధుల దుర్వినియోగం అవుతుందే తప్ప సమస్య మాత్రం ఎంతకీ పరిష్కారం కావడం లేదని తెలిపారు.కిన్నెరసాని మంచినీటి సరఫరా విషయంలో జిల్లా అధికారులందరూ పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.ఈ లీకేజీ పాపం స్థానిక ఎమ్మెల్యే వనమాదేనని ఆరోపించారు.ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించే విషయంలో అవినీతి,అక్రమాలకు పాల్పడడం వల్లే ప్రజలు నీటి కష్టాలను ఎదుర్కొంటు న్నారని అన్నారు.కేవలం కాంట్రాక్టర్లకు బిల్లులను దోచి పెట్టేందుకే ప్రతి నెల మరమ్మత్తుల పేరుతో లక్షల రూపాయల నిధులను దుర్వినియోగం చేస్తున్నా రని ఆరోపించారు.ఇకనైనా అధికారులు లీకేజీ లేకుండా కిన్నెరసాన్ని నీటిని సరఫరా చేయాలని లేని పక్షంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను మమేకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున రావు,సాయి,జిల్లా కార్యదర్శులు మాలోత్ వీరు నాయక్,చెనిగారపు నిరంజన్ కుమార్, కాటబోయిన చరణ్,తలగంపల రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలలో ర్యాగింగ్ నిషేధించాలి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

**శామ్, జూలై15(కెరటం ప్రతినిధి)**

విద్యా సంస్థలలో ర్యాగింగ్ ను నిరోధించేందుకు " యాంటీ ర్యాగింగ్ పర్యవేక్షణ కమిటీ"ని ఏర్పాటు చేయాలని న్యాయమూర్తి జి.భానుమతి అన్నారు. ధన్వంతరి ఫార్మసి కాలేజ్, సుజాతనగర్‌లో శనివారం "విద్యా సంస్థలలో ర్యాగింగ్ నిషేధం" అనే అంశం పైన జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి జి.భానుమతి ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతు ప్రతి కళాశాల ప్రాంగణం మరియు నోటీస్ బోర్డులో ర్యాగింగ్ నిరోధక హెల్ప్ లైన్ నెంబర్, బోర్డును ఏర్పాటు చేయాలని తెలిపారు. కళాశాలకు నూతనంగా వచ్చే విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు, కళాశాల యాజమాన్యం స్నేహభావంతో, వారిలో ఆత్మవిశ్వాసం నింపేలా మెలగాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలు, కళాశాల ప్రాంగణంలో ర్యాగింగ్‌ను నివారించేందుకు పోలీసు వారు ప్రత్యేక నిఘా పెట్టాలని తెలిపారు. ర్యాగింగ్ భూతాన్ని




తరిమికొట్టేందుకు సంబంధిత కళాశాల యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకో వాలని తెలిపారు. కళాశాల ప్రాంగణం, వసతి గృహాలలో సీసీ కెమెరాలుతో నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ర్యాగింగ్‌కు పాల్పడినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా న్యాయ మూర్తి తెలి పారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తంరావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కాసాని రమేష్, న్యాయవాది లక్కినేని సత్యనారాయణ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగస్రవంతి, కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ రామకో టేశ్వరరావు, డాక్టర్ నాగరాజు, సుజాతనగర్ ఎస్ఐ పి. తిరుపతిరావు, కొత్తగూడెం షీ టీమ్ ఎస్ఐ పి.రమాదేవి, న్యాయవాదులు జి.సునంద, మెండు రాజమల్లు కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

### బూర్గంపహాడ్ అదనపు ఎస్సై భూక్యా శ్రీను

**బూర్గంపహాడ్, జూలై15(కెరటం ప్రతినిధి)**

యువత గంజాయి, గుట్కా, మద్యం మత్తుకు బానిసలు కావద్దని అదనపు ఎస్సై భూక్యా శ్రీను అన్నారు. శనివారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ లో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వచ్చి పోయే వాహనాలను సిబ్బంది ఆపగా ఆయన క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్సై మాట్లాడుతూ... మాదక ద్రవ్యాలతో వాహనాలతో పట్టుబడితే సీజ్ చేయడమే కాకుండా చట్టపరమైన చర్యలు ఉంటాయని, యువత మంచి భవిష్యత్ అంధకారమవుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కటకటాల పాలు కావాల్సిందేనని, ద్విచక్రవాహనదారులు రోడ్డుపైకి వచ్చేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు వాహన పత్రాలు కలిగి ఉండాలని, నెంబరేట్లు సరిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ పాపయ్య, సిబ్బంది వెంకటరమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వనమా సమీక్ష

**శామ్, జూలై15(కెరటం ప్రతినిధి)**



కొత్తగూడెం నియోజకవర్గలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులలో పంచాయతీరాజ్, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెంకి రూ.115 కోట్లు, పాల్వంచకు రూ.100 కోట్లు అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికను పనులు పూర్తి చేయాలి తెలిపారు. పాల్వంచ, కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ లైటింగ్ పనులను ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, చుంచుపల్లి ఎంపీపీ బాధావత్ శాంతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య శ్రీను, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఆర్ అండ్ బి డిఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డిఇ, మిషన్ భగీరథ డిఈ, ఏఈ, మున్సిపల్ డిఈలు, ఏఈలు, మున్సిపల్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రచార కమిటీ కోకన్వీనర్‌గా పొంగులేటి

- పొంగులేటి నియామకం పట్ల జిల్లాలో సంబురాలు
- పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసిన నాయకులు
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి
- వచ్చే ఎన్నికల్లో సత్తా చాటుతాం
- జిల్లా కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావ్, టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు



**శామ్, జూలై15(కెరటం ప్రతినిధి)**

రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో అధికారం కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న కృషి అందరికి తెలిసిందే. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి టీపీసీసీలో చోటు కల్పించి ప్రచార కమిటీ కోఛైర్మన్‌గా పదవి బాధ్యతలు ఇవ్వడం శుభ పరిణామమని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావ్, టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు అన్నారు. పొంగులేటికి ప్రచార కమిటీలో పదవి ఇవ్వడంతో కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులతో కలసి కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జై కాంగ్రెస్, జై పొంగులేటి నినాదాలు చేస్తూ బాణసంచాలను పేల్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, ఎర్రంశెట్టి ముత్తయ్య, దేవరగట్ల ప్రసాద్, చింతలపూడి శేఖర్, గోరేబాబు, దుర్గారావు, సత్యనారాయణ రెడ్డి, గౌస్, పూనం శీను, ఆకునూరి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

**పాల్వంచలో సంబురాలు....**

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్‌గా పదవి వచ్చిన సందర్భంగా పాల్వంచలో పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేశారు. అభిమానుల ప్రజల కేరింతల మధ్యలో బాంబుల మోతల నడుమ కేక్ కట్ చేసి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింత నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.











## నూతన కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్

**శామ్, జూలై15(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రియాంక అలా ఐఏఎస్‌ని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షులు వెంకట పుల్లయ్య, కార్యదర్శి పి.విజయ్ కుమార్, కోశాధికారి కష్టాల వెంకటేశ్వరరావు, కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు జే అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు బి గన్యా, ఉపాధ్యక్షులు ఎన్ కనకదుర్గ, సహాయ కార్యదర్శి సిహెచ్ రామకృష్ణ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు తమకు పూర్తి సహకారాన్ని అందిస్తారని జిల్లాని ముందు ఉంచడానికి తమ సహాయ సహకారాలు అందిస్తామని నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.





## భట్టి విక్రమార్కని సన్మానించిన పోట్ల

**శామ్, జూలై15(కెరటం ప్రతినిధి)**

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర దిగ్విజయంగా ముగించుకొని మొదటిసారి గాంధీ భవన్ కు విచ్చేసిన సీఎల్పీ నాయకులు మధిర శాసనసభ్యులు మల్లు బట్టు విక్రమార్కని మాజీ ఎమ్మెల్సీ టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలో మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ పాదయాత్రలో వారికి ఎదురైనటువంటి అనుభవాలను పంచుకుంటూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజల కష్టాలన్నీ ఇచ్చిన హామీలను తీర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దేనిని 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది అన్న దానికి నిదర్శనంగా రాబోవు రోజుల్లో మరొక యాత్ర చేపట్టబోతున్నట్టు వెల్లడించారు.



# కమ్యూనిటీ స్థలం

# అక్రమంగా రిజిస్ట్రేషన్

- మా కుల సంఘానికి చెందిన భూమిని కబ్జా నుండి రక్షించాలి
- జిల్లా ఉన్నతాధికారులు కమిటీ వేసి విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి
- అక్రమ పట్టాను రద్దు చేయాలి న్యాయం చేసే వరకు పోరాటం ఆగదు
- మాజీ కౌన్సిలర్, మాదిగ కుల సంఘం సభ్యురాలు వై.లక్ష్మీబాయి

**శామ్, జూలై15(కెరటం ప్రతినిధి)**

కుల సంఘానికి(ఎస్సీ కమ్యూనిటీ కోసం కేటాయించిన స్థలం) చెందిన భూమిని కబ్జా చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ పట్టాను చేయించున్నారనీ అట్టి ఇంటి పట్టాను రద్దు చేసి అందుకు కారణమైన అందరిపై చర్యలు తీసుకోవాలని మాదిగ కుల సంఘం సభ్యురాలు వై.లక్ష్మీబాయి అధికారులను డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెం గాజుల రాజంబస్తీలోని ఆక్రమణకు గురైన కుల సంఘానికి





చెందిన స్థలం వద్ద విలేకరులతో వై.లక్ష్మీబాయి మాట్లాడారు. కమ్యూనిటీ స్థలంను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న బొప్పి రాజేశ్వరీతో పాటు చేసిన అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు కమిటీ వేసి విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ కుల సంఘానికి చెందిన భూమిని కబ్జా నుండి రక్షించాలని, అక్రమంగా బొప్పి రాజేశ్వరీ పట్టాను రద్దు చేసి తిరిగి స్వాధీనం చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. కుల సంఘానికి చెందిన స్థలంను తిరిగి అప్పగించకపోతే ఎమ్మార్ఓ, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల వద్ద పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. కుల సంఘంలో సభ్యురాలు కాని బొప్పి రాజేశ్వరీ (భర్త కృష్ణ లేట్) ఎస్సీ కమ్యూనిటీ స్థలంను ఇల్లు లేకుండానే ఖాళీ స్థలంలో ఇళ్లు ఉన్నట్లు చూపించి అక్రమంగా రిజిస్ట్రేషన్ను చేయించుకుందనీ ఆరోపణలు చేశారు. 1985 నిరుపేద దళితులు సర్వే నెంబర్ 143లో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని నివసించామని ఆ సమయంలో కె.శంకర్డ్. అనే వ్యక్తి ఆ స్థలం తమదని కోర్టుకు వెళ్లినట్టు తెలిపారు. ఈ స్థలం తమదని 16 మంది దళితులపై కె.శంకర్ గౌడ్ కొత్తగూడెం సివిల్ కోర్టులో దావా వేశాడని ఆ కేసులో 9-02-1996లో దళితులకు అనుకూలంగా తీర్పును ఇచ్చిందని తెలిపారు. ఈ స్థలం విషయంలో కోర్టులో రాజేశ్వరీ వేసిన దావాను కొట్టి వేసిందని, అయినా కోర్టును దిక్కరించి కుల సంఘానికి చెందిన స్థలంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ పట్టా చేయించుకుని ఇల్లు కట్టుకుందని ఆ స్థలం కోసం ఏర్పాటు చేసిన కమిటీ సమయంలో ఆ రాజేశ్వరీకి నిండా ఆరేళ్లు కూడా లేవు ఈ బస్తీకి చెందినది కాదు అయినా అలాంటిది ఆమెకు ఎలా స్థలం వర్తిస్తుందని ప్రశ్నించారు. అధికారుల చుట్టు ఎంత తిరిగినా న్యాయం జరగలేదని అన్నారు. 2020 ఏడాది నుండి ఎమ్మార్వోకు, ఆర్డీవోకు, కలెక్టర్లకు ఆ స్థలం ఎస్సీ కమ్యూనిటీ కోసం కేటాయించిందని ఎవరికి రిజిస్ట్రేషన్ చేయవద్దనీ ఫిర్యాదు చేశామని అయినా మాకు న్యాయం జరగలేదని ఆరోపించారు. అధికారులు ఒక కుల సంఘానికి చెందిన స్థలం అని తెలిసినప్పటికి ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి ఎస్సీ కమ్యూనిటీ కోసం స్థలం లేకుండా చేశారని అలా చేసిన అధికారులను గుర్తించి ఉన్నతాధికారులు కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలనీ లేని పక్షంలో ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళనలతో తమ పోరాటంను కొనసాగుతుందని న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వై.లక్ష్మీబాయి హెచ్చరించారు.

# డిస్టిక్ గవర్నర్ 320-ఈ గవర్నర్‌కు ఘన సత్కారం

**శామ్, జూలై15(కెరటం ప్రతినిధి)**

అమెరికా బోస్టన్ నగరంలో డిస్టిక్ గవర్నర్ 320 ఈ గవర్నర్‌గా ప్రమాణస్వీకారం ముగించుకొని ఇండియాకు విచ్చేసిన గవర్నర్ సిహెచ్ వి శివప్రసాద్‌కి ఖమ్మం జిల్లా క్లబ్స్, సత్తుపల్లి, వైరా, అశ్వరావుపేట, వియం బంజర, తల్లాడ, కొత్తగూడెం సింగరేణి, శ్రీనగర్, పాల్వంచ, గోల్డ్ పాల్వంచ, కిన్నెరసాని, మణుగూరు, అశ్వాపురం, భద్రాచలం,





కొత్తగూడెం మిలీనియం వారి ఆధ్వర్యంలో నాయకునిగూడెం దగ్గర ఘన స్వాగతం పలికారు. నాయకనుగూడెం నుండి కొత్తగూడెం వరకు భారీ ర్యాలీగా కొత్తగూడెం క్లబ్బులో ఓం క్లబ్ కొత్తగూడెం మిలీనియం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీజీలు గోపాల్ రెడ్డి, కాపా మురళీకృష్ణ, దారా కృష్ణారావు, అమృతపల్లి కోటేశ్వరరావు, క్యాబినెట్ సెక్రటరీ సాతులూరి సత్యనారాయణ, క్యాబినెట్ ట్రెజరర్ రాయల శాంతయ్య, ఆర్‌సిలో గబిట రాజయ్య, చలపతిరావు, లగడపాటి ప్రభాకర్, గెట్ టీం శ్యాంబాబు, జోన్ చైర్మన్లు వెంకట పుల్లయ్య, ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, విలీనం క్లబ్ పిఎస్‌టిలు గుత్తుల శ్రీనివాసు, సక్రు, బాలు, సీనియర్ నెంబర్లు జేబీ మోహన్, పితాని సత్యనారాయణ, నరేష్, బొక్క శ్రీను, గ్రంధి రమేష్, పల్లపు వెంకటేశ్వర్లు, మోహన్, నవీన్, గబ్బిట విజయలక్ష్మి, గుత్తుల విజయలక్ష్మి, కొత్తగూడెం క్లబ్ ప్రెసిడెంట్ దస్తగిరి, సెక్రటరీ లగడపాటి రమేష్, కొత్తగూడెం సీనియర్ నెంబర్లు ఆముదాల ఇంకా నరసయ్య, పల్లపోతు వాసు తదితరులు పాల్గొన్నారు.



## మందుబాబుల ఆగడాలు కట్టడిచేయండి

**టూ టౌన్ సిఐకి శ్రీ శ్రీ శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ కమిటీ వినతి**

**శామ్, జూలై15(కెరటం ప్రతినిధి)**

రుద్రంపుర్, ఎర్రగడ్డ ,గౌతంపుర్ కాలనీల సమీపంలోని శ్రీ శ్రీ శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల జాతర గత 34 స" నుండి జరుగుచున్నదని, భక్తుల కొరకు కమ్యూనిటీహాల్, 4 రూమ్స్ నిర్మించడం జరిగిందని, వీటి తాళాలు తలుపులు హిండిలు, మందు బాబులు పగలగొట్టటం జరిగిందని, వీరి ఆగడాలను కట్టడి చేయాలని శ్రీ శ్రీ శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల ఆలయ కమిటీ టూ టౌన్ సిఐ రమేష్ కుమార్‌కు విన్నవించింది. దేవుడి ప్రాంగణంలో ఇలాంటివి చేయకూడదు అని చెప్పటం జరిగింది, కానీ ఇక్కడ చాలా ఇబ్బందులు చేస్తున్నారని, కమిటీ వారము గుడి ప్రెసిడెంట్ సంపత్ రావు ఆధ్వర్యంలో 2 టౌన్ సిఐ రమేష్ కుమార్‌ని కలిసి గుడి దగ్గర పెట్రోలింగ్ చేయగలరని ఈ పనులు చేస్తున్నవారిని పట్టుకొని తగిన చర్యలు తీసుకోగలరని కోరడం జరిగింది. దీనికి సిఐ సానుకూలంగా స్పందించడం జరిగినది, రోజు పెట్రోలింగ్ ప్లాన్ చేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సంపత్ రావు, ఎండీ.రజాక్, అజీజ్ ఖాన్, రవీందర్, రాంచందర్, గోపి కుమార్, మంగలి వెంకన్న, బిక్షపతి, పోశం కుమార్, సమ్మయ్, కిరణం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.







## సెయింట్ జోసఫ్‌లో ఘనంగా బోనాల సంబరాలు

**శామ్, జూలై15(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలం ధన్‌బాద్ గ్రామపంచాయతీలో ఉన్న సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జార్జి రెడ్డి హాజరయ్యారు. ఎల్‌కేజి, యుకేజీ విద్యార్థులు వివిధ వేషధారణలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు బోనాలు ఎత్తుకొని సాంప్రదాయమైన నృత్యాలు చేశారు. అనంతరం ముఖ్య అతిధి స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జార్జి రెడ్డి బోనాల విశిష్టతను మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బోనాలు ఎందుకు చేసుకుంటారు అనే అంశం మీద ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, బ్రదర్ అభిలాష్, విద్యార్థుల, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

